క్లుప్తంగా

అక్రమ రవాణాకు అడ్డుకట్ట



చెక్‌పోస్టు తనిఖీ చేస్తున్న డీఎస్పీ శ్రీనివాసులు

బొమ్మనహాళ్: మద్యం, నగదు అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తున్నట్లు డీఎస్పీ శ్రీనివాసులు తెలిపారు. శనివారం ఆంధ్ర సరిహద్దులోని బొమ్మనహాళ్ చెక్‌పోస్టును డీఎస్పీ తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సరిహద్దులో చెక్‌పోస్టులను ఏర్పాటు చేశామన్నారు. కర్ణాటక రాష్ట్రం నుంచి అక్రమ మద్యం, నగదు రాష్ట్రంలోకి రాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కర్ణాటక రాష్ట్రం నుంచి ఆంధ్రాలోకి వచ్చే ప్రతి వాహనాన్నీ పరిశీలించాలని, సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో రాయదుర్గం రూరల్ సీఐ ప్రసాద్, ఎస్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యం



కార్యకర్తలతో మాట్లాడుతున్న పామిడి వీరా

కుందుర్పి: వైఎస్సార్ కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా మన మందరం సమన్వయంతో పని చేద్దామని ఏడీసీసీ మాజీ చైర్మన్ పామిడి వీరాంజనేయులు పిలుపునిచ్చారు. శనివారం రాత్రి ఆయన కుందుర్పిలో వైఎస్సార్‌సీపీ నాయకులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు 20 రోజులు మాత్రమే గడువు ఉందని, ప్రతి కార్యకర్తా ప్రభుత్వం అందించిన పథకాలను ప్రతి గడపలోనూ వివరించాలన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓట్లేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరాలని తెలిపారు. మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ పాలాక్షి, ఎంపీపీ నాగరాజు, వైస్ ఎంపీపీలు భీమిరెడ్డి, అజయ్‌బాబు, జేసీఎస్ కన్వీనర్ రాము, సొసైటీ అధ్యక్షులు వన్నూర్‌రెడ్డి, సర్పంచ్ రామూర్తి, ఎంపీటీసీ సభ్యులు హనుమంతరాయుడు, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు రాజగోపాల్, మాజీ ఎంపీటీసీ తిప్పేస్వామి, నాయకులు పెద్ద ఓబులేసు, నాగలక్ష్మి పాల్గొన్నారు.

టీడీపీ, కాంగ్రెస్‌కు భారీ షాక్



అభ్యర్థి రంగయ్య సమక్షంలో పార్టీలోకి చేరుతున్న దృశ్యం

శెట్టూరు: మండలంలోని మంగంపల్లి వద్ద కుందుర్పి మండలం కృష్ణాపురానికి చెందిన ఎనిమిది కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో శనివారం చేరాయి. వీరందరూ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య సమక్షంలో పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ నుంచి తిప్పన్న, మల్లికార్జున, నాగేశ్వరావు, మాజీ వైస్ సర్పంచ్ సెల్లూరు హనుమంతరాయుడు, రామంజి, నాగమణి, వెంకటమ్మపల్లి గోవిదప్ప, టీడీపీ నుంచి రామప్ప వైఎస్సార్‌సీపీలో చేరారు. అనంతరం చిన్నంపల్లిలో టీడీపీ నుంచి ముత్రాసి అచ్చమ్మ, ఎల్లమ్మ, రామచంద్ర, భారతి, లక్ష్మీదేవి, సిన్నీరమ్మ, శ్యామలమ్మ, ఈశ్వరమ్మ, సోమశేఖర్, లిఖిత, కురుబ వెంకటేశులు, హరిజన మంజునాథ బోయ శివన్న, బోయ ఆంజి కుటుంబాలు పార్టీ తీర్థం పుచ్చుకున్నాయి.

యువరైతు ఆత్మహత్య

విడపనకల్లు: హావళిగికి చెందిన పవన్‌రెడ్డి (24) అప్పుల బాధ తాళలేక ఉరి వేసుకొని శనివారం ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాలు.. గ్రామానికి చెందిన ప్రహ్లాదరెడ్డి, నిర్మలమ్మ దంపతుల కుమారుడు పవన్‌రెడ్డి ఎకరా పొలంతోపాటు కౌలుకు మరో ఐదెకరాలు తీసుకొని మిరప సాగు చేశాడు. దాదాపు రూ.15 లక్షల వరకు అప్పు చేశాడు. పంట గిట్టుబాటు కాక, అప్పు తీర్చే మార్గంలేక మనస్తాపం చెందాడు. ఏడాది క్రితం తండ్రి ప్రహ్లాదరెడ్డి మరణించాడు. అప్పటి నుంచి కుటుంబ భారం మొత్తం పవన్‌రెడ్డిపై పడింది. అనంతపురంలో ఓ హోటల్‌లో వర్కర్‌గా చేస్తుండేవాడు. అక్కడే అద్దె ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనంతపురం నాల్గో పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మహిళకు గాయాలు

కళ్యాణదుర్గం రూరల్: మున్సిపాలిటీ పరిధిలోని ఒంటిమిద్ది గ్రామ సమీపంలో ఆటో ఢీకొని మహిళ గాయపడింది. పోలీసులు తెలిపిన మేరకు.. ఒంటిమిద్ది గ్రామానికి చెందిన యశోదమ్మ అనే మహిళ అదే గ్రామం సమీపంలో రోడ్డు దాటుతుండగా, సమయంలో అనంతపురం వైపు నుంచి కళ్యాణదుర్గం వైపు అతి వేగంగా వచ్చిన ఆటో యశోదమ్మను ఢీకొట్టింది. ఈ సంఘటనలో యశోదమ్మ గాయపడింది. స్థానికులు సీహెచ్‌సీకి తరలించారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



వజ్రకరూరు/బొమ్మనహాళ్: వజ్రకరూరు మండలంలోని జనార్దన వేంకటేశ్వరస్వామి ఆలయం, నేమకల్లు ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం విశేష పూజలు నిర్వహించారు. ఆలయంలో స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, మహా మంగళహారతి, తీర్థ ప్రసాదాలు అందించారు.

గెలిపించండి.. మరింత అభివృద్ధి చేస్తాం

- ఉరవకొండలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డి



ఉరవకొండలో ఇంటింటా ఎన్నికల ప్రచారంలో ఓట్లు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వ



విడపనకల్లు మండలం పాలికిలో ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ: త్వరలో జరగబోవు ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించండి.. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు.శనివారం పట్టణంలోని 10 వార్డులో ఇంటింటికీ విశ్వన్న ఎన్నికల ప్రచార కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభమైంది. స్థానిక పార్కు ఆంజనేయస్వామి స్వామి ఆలయం నుంచి భారీ ఊరేగింపు మధ్య పట్టణ నాయకులు గట్టు ఎర్రిస్వామి, కాసుల ఆంజనేయప్రసాద్ ఆధ్వర్యంలో విశ్వేశ్వరరెడ్డికి స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ఎమ్మెల్యే అభ్యర్థి ఫ్యాన్‌కు గుర్తుకు ఓటేయాలని ప్రజలను అభ్యర్థించారు.

జగనన్న పాలనతో ప్రజలు సంతృప్తి .. : ప్రచార సభలో విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ ప్రజల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనపై ప్రజలు ఎంతో సంతృప్తిగా ఉన్నారని, ఏ ఇంటికి వెళ్లినా సాదరంగా స్వాగతం పలుకుతున్నారన్నారు. ఈఐదేళ్లలో ఒక్క ఉరవకొండ నియోజకవర్గంలోనే 3 వేల కోట్లకు పైగా అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వారా ఖర్చుపెట్టినట్లు తెలిపారు. పట్టణంలో తాగునీటి సమస్య తీర్చేందుకు ఎన్నికల అనంతరం రూ.10 కోట్లతో ప్రత్యేక పైప్‌లైన్ పనులు ప్రారంభమవుతాయన్నారు. ఎంపీపీ నరసింహులు, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, మార్కెట్‌యార్డు చైర్మన్ సుశీలమ్మ, సర్పంచ్ లలితమ్మ, ఉపసర్పంచ్ వన్నప్ప, జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ జీఎంఎస్ మీరంబాషా, మాజీ ఎంపీపీ చంద్రమ్మ, చేనేత విభాగం నాయకులు ఎంసీ నాగభూషణం, చెంగలమహేష్, సాధు కుళ్లాయిస్వామి, కోఆప్షన్ సభ్యులు పామిడి సలీం, జేసీఎస్ కన్వీనర్ ఆసీఫ్, తాజు, జిలాన్, వన్నూర్‌సాబ్, కురుబ, ఎంబీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు గోవిందు, వెంకటేష్‌లు పాల్గొన్నారు.

కేశవ్..ఉరవకొండ ప్రజలకేం చేశావ్!

విడపనకల్లు: కేశవ్..నియోజకవర్గ ప్రజలు నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించారు.. నమ్మి ఓట్లు వేసి గెలిపించిన ప్రజలను ఏనాడైనా పట్టించుకున్నావా? .. ఎప్పుడూ వ్యాపారాలు, నీ సొంత లాభం చూసుకుంటూ నగరాలకే పరిమితమయ్యావ్.. ఏం అభివృద్ధి చేశావని ఓట్లడుగుతున్నావ్ అని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి ప్రశ్నించారు. శనివారం మండలంలోని పాలికి గ్రామంలో 'ఇంటింటికీ విశ్వన్న' కార్యక్రమంలో భాగంగా ఎన్నికల ప్రచారం చేశారు. స్థానిక నాయకులు సర్పంచు బోయ నాగమ్మ, బోయ దేవేంద్ర, గాజుల చిన్నవెంకటేశులు, మాధవరెడ్డి, మనో విశ్వాస్‌రెడ్డి, వరదారెడ్డి, నాగిరెడ్డి, మల్లయ్యస్వామి, గాదెప్ప, బసవరాజు, పెద్ద వెంకటేశులు విశ్వేశ్వరరెడ్డికి స్వాగతం పలికారు.

పెద్దకొడుకును అన్నావ్.. బాగోగులు పట్టించుకున్నావా? : అనంతరం బహిరంగ సభలో విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ బతుకులు మారతాయని గెలిపించారు.. ఏనాడైనా గ్రామాల పరిస్థితులు, స్థితిగతులు పట్టించుకున్నావా? అని ప్రశ్నించారు. నియోజకవర్గ రైతుల కోసం హంద్రీనీవా నీరు ఏప్రిల్ మొదటి వారం వరకు అందించిన ఘనత కూడా సీఎం జగన్‌కే సొంతం అన్నారు. హంద్రీనీవా నీటిని జీబీసీకి తరలించి, మిరప రైతులను ఆదుకుంటే అందులో కూడా కేశవ్ నీటి రాజకీయాలు చేస్తాడని అన్నారు. చంద్రబాబు ప్రజలను మోసం చేస్తే.. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం ప్రజలే నా దేవుళ్లు అని నమ్మిన వ్యక్తి అన్నారు. ప్రజలకు మేలు జరిగి ఉంటేనే వైఎస్సార్‌సీపీ గుర్తు ఫ్యాన్‌కు ఓటు వేయాలని ధైర్యంగా అడిగిన సీఎం అని గుర్తు చేశారు. ఎస్సీ కాలనీలో ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని విశ్వేశ్వరరెడ్డికి స్వాగతం పలికారు. బీసీ కాలనీలో ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు రెండుసార్లు ఓట్లేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా శంకరనారాయణను గెలిపించాలని కోరారు. ఎంపీపీ కరణం పుష్పావతి, జెడ్పీటీసీ హనుమంతు, వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు సీపీ వీరన్న, నాయకుల జేసీఎస్ కన్వీనర్ భరత్‌రెడ్డి, భీంరెడ్డి, సుంకప్ప, బాలశేఖర్, విజయ్, అక్బర్, హంపయ్య, ప్రసాదు, ఉమా శంకర్, సురేష్‌యాదవ్, వెలుగొండ ఓబయ్య, ఎంపీటీసీ ఓబుశేసు, కేశన్న, మస్తాన్, భీంరావు, మాధవరెడ్డి, వారాదిరెడ్డి, నాగిరెడ్డి,దేవేంద్ర,విశ్వాస్‌రెడ్డి, ప్రసాదరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విశ్వేశ్వరరెడ్డి గెలవాలని పూజలు : ఎమ్మెల్యేగా విశ్వేశ్వరరెడ్డి గెలవాలని స్థానిక దుర్గమ్మ దేవి ఆలయంలో వైఎస్సార్‌సీపీ నాయకులు శనివారం ప్రత్యేక పూజలు చేశారు. పలు కాలనీల్లో ఇంటింటా తిరుగుతూ విశ్వేశ్వరరెడ్డి ఈనెల 22న నామినేషన్ వేస్తున్నారని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఎస్సీసెల్ జిల్లా నాయకులు సుంకన్న, యువనాయకులు దేశాయ్ సిద్దార్థ, కోఆప్షన్ సభ్యులు లతీఫ్, బీసీ సెల్ నాయకులు కురుబ గిరిబాబు, సచివాలయ కన్వీనర్ నాగరాజు ఉలిగన్న, మండలి హనుమంతు, వడ్డే సుధాకర్, నాగరాజు పాల్గొన్నారు.

22న వై.విశ్వేశ్వరరెడ్డి నామినేషన్

ఉరవకొండ: నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి ఈనెల 22న నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఉదయం 9 గంటలకు భారీ ర్యాలీగా ఉరవకొండ ఈఆర్‌ఓ కార్యాలయానికి చేరుకొని నామినేషన్ పత్రాలను దాఖలు చేస్తారు.

ప్రణయ్‌రెడ్డి తరఫున నామినేషన్ దాఖలు



ప్రణయ్‌రెడ్డి తరఫున నామినేషన్ వేస్తున్న దృశ్యం

ఉరవకొండ: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి తనయుడు వై.ప్రణయ్‌రెడ్డి తరఫున శనివారం పార్టీ నాయకులు వడ్డ సలీం, ఏసీ ఎర్రిస్వామి, కొడిగి గోవిందు, ఎంసీ నాగభూషణం, అడ్వొకేట్ నరేంద్రరెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ పత్రాలను ఆర్‌ఓ కేతన్‌గార్గ్‌కు అందించారు.

బీఎస్పీ తరఫున నామినేషన్ దాఖలు

కళ్యాణదుర్గం: బీఎస్పీ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా శెట్టూరు మండలం ఐదుకల్లుకు చెందిన హరిజన నాగమ్మ నామినేషన్‌ను దాఖలు చేశారు. స్థానిక ఆర్‌ఓ రాణీసుస్మిత నామినేషన్ స్వీకరించారు.

కూలీలందరికీ ఉపాధి పనులు

కూడేరు: మండలంలోని కమ్మూరు, గొటుకూరు పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం కింద చేస్తున్న పనులను ఏపీఓ తులసిప్రసాద్ శనివారం తనిఖీ చేశారు. నాణ్యతగా చేయించాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ఆయన కూలీలతో మాట్లాడారు. కార్యక్రమంలో టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

కళ్యాణదుర్గం రూరల్: లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని డాక్టర్ విజేంద్ర తెలియజేశారు. శనివారం మండల పరిధిలోని వర్లిలోని అంగన్‌వాడీ సెంటర్‌లో లింగ నిర్ధారణపై స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీహెచ్‌ఎస్ భాగ్యలక్ష్మి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుధారాణి, ఎంఎల్‌హెచ్‌ఎస్ గాయిత్రి, అంగన్‌వాడి సిబ్బంది, పాల్గొన్నారు.

దేశం మెచ్చిన జననేత సీఎం జగన్

- ఎన్నికల ప్రచారంలో అభ్యర్థి రంగయ్య



ఐదుకల్లులో తలారి రంగయ్యకు స్వాగతం పలుకుతున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

శెట్టూరు: దేశం మెచ్చిన నేత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య అన్నారు. శనివారం మండలంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఉమామహేశ్వర నాయుడుతో కలిసి రోడ్ షో నిర్వహించారు. ఉదయం ఐదుకల్లులో ప్రారంభమైన రోడ్ షో మంగమ్మపల్లి, యాట కల్లు, చిన్నంపల్లి, బచ్చేహళ్లి, గొల్లల దొడ్డి, కైరేవు, ముద్దలాపురం, చెర్లోపల్లి, మాలేపల్లి, లక్ష్మంపల్లి, మాకోడికి తండా, మాకోడికి, కరిడిపల్లి, చింతర్లపల్లి గ్రామాల్లో సాగింది.

కాంట్రాక్టర్‌ను నమ్మి ఓట్లేస్తే నిండా ముంచేస్తాడు..

తలారి రంగయ్య మాట్లాడుతూ నన్ను గెలిపిస్తే కళ్యాణదుర్గం అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తా, అదే కాంట్రాక్టర్ అమిలినేని సురేంద్రబాబును నమ్మి ఓట్లేస్తే నిండా ముంచుతాడని ఓటర్లకు గుర్తు చేశారు. అమిలినేని ఎన్నికల తర్వాత మీకు కనిపించడని, కేవలం ఎన్నికల కోసం మాత్రమే ప్రజల వద్దకు వచ్చాడన్నారు. ఉమా మట్లాడుతూ కళ్యాణదుర్గంలో ఎన్నడూలేని విధంగా కులాల మధ్య చిచ్చు పెట్టేందుకు టీడీపీ నేతలు చూస్తున్నారన్నారు.వైఎస్సార్‌సీపీ నేతలు బోయ తిప్పేస్వామి, తిమ్మరాజమ్మ, మంజునాథ, సోమనాథ రెడ్డి, శివన్న యాదవ్, ముత్యాలు, రామభీమప్ప, ఎర్రిస్వామి, శివారెడ్డి, సుధీర్, హరినాథ రెడ్డి, బొమ్మజ్జి రమేష్, రామకృష్ణ, తిప్పేస్వామి, ఎమ్మెస్ రాయుడు, వీరాంజనేయులు పాల్గొన్నారు.

నాయకుడికి పరామర్శ

కళ్యాణదుర్గం రూరల్: బోరంపల్లిలో వైఎస్సార్‌సీపీ నాయకుడు రామిరెడ్డి తల్లి లక్ష్మీదేవి అనారోగ్యంతో శనివారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎంపీ తలారి రంగయ్య బోరంపల్లికి వెళ్లి లక్ష్మీదేవి మృతదేహానికి నివాళులర్పించారు. రాష్ట్ర నాయకులు తిప్పేస్వామి, వైఎస్సార్ సీపీ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, జయరాంరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

నేడు రంగయ్య పర్యటన

కుందుర్పి: మండలంలోని 5గ్రామ పంచాయతీల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య ఆదివారం రోడ్‌షోలు నిర్వహించనున్నారు. ఈమేరకు మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, ఎంపీపీ నాగరాజు తెలిపారు. ఎనుముల, రుద్రంపల్లి, బోదపల్లి, గురువేపల్లి, ఎస్. మల్లాపురం, కరిగానిపల్లి తెనగల్లు, తూము కుంట, కృష్ణాపురం, బెస్తరపల్లి గ్రామాల్లో రంగయ్య పర్యటిస్తున్నట్లు తెలిపారు.



ఐదకల్లులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య

పేదల సంక్షేమమే వైఎస్సార్‌సీపీ ధ్యేయం



బొమ్మనహాళ్‌లో ప్రచారం చేస్తున్న రాయదుర్గం అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి సతీమణి యశోద



కళ్యాణదుర్గంలో ప్రచారం చేస్తున్న తలారి రంగయ్య సతీమణి తలారి ఉష

బొమ్మనహాళ్: పేదల సంక్షేమమే వైఎస్సార్‌సీపీ ధ్యేయమని ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి సతీమణి యశోదమ్మ తెలిపారు. శనివారం మండలంలోని గోవిందవాడలో ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పొరాళ్ల శిల్ప, రామాంజనేయులు, ఉషారాణి, ఈశ్వరరెడ్డి, లోకేష్, రాజ్‌కుమార్, పయ్యావుల సత్యన్న, రమేష్, వన్నూరుస్వామి, తిప్పేస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యం

కళ్యాణదుర్గం రూరల్: ప్రజా సంక్షేమే లక్ష్యంగా జగనన్న ప్రభుత్వ పని చేస్తుందని తలారి రంగయ్య సతీమణి తలారి ఉష తెలియజేశారు. శనివారం కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలో 15,16 వార్డుల్లో ఎన్నికల ప్రచారం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ మారుతమ్మ, కౌన్సిలర్, పట్టణ జేసీఎస్ కన్వీనర్ అర్చన, మహిళ సంఘాల అధ్యక్షురాలు హేమ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బిక్కి నాగలక్ష్మి, కిరిటీ, తలారి సత్తి, రూప, నాయకులు పాల్గొన్నారు.

కంబదూరులో తలారి కృష్ణ ప్రచారం

కంబదూరు: మండల కేంద్రంలోని కంబదూరు ఆర్డీటీ కాలనీ,లక్ష్మీదేవమ్మ కాలనీ, పాత ఎస్సీ కాలనీ, జోగిని కాలనీ, కురాకులపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య సోదరుడు తలారి కృష్ణ శనివారం ప్రచారం చేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు బాబురెడ్డి, నాగరాజు, గోవింద్, హనుమంతరాయుడు, సాకే గంగాధర్, నీలి శంకరప్ప, బీమేష్, తిమ్మరాయుడు,చందన శివాజీ, చంద్రశేఖర్, ఫయాజ్, అలీ, మల్లేష్, నాగరాజు, విల్సన్,క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ పరిధిలో జోరుగా ప్రచారం

కళ్యాణదుర్గం రూరల్: మండలంలోని బోరంపల్లిలో మున్సిపాలిటీలోని 1,2,3,19,23 వార్డులో వైఎస్సార్‌సీపీ నాయకులు శనివారం ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య, ఎంపీ అభ్యర్థి శంకరనారాయణను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ శ్రీనివాసులు, కౌన్సిలర్లు పూసుల భాగ్యలక్ష్మి, సురేష్, రాము, పట్టణ జేసీఎస్ కన్వీనర్ అర్చన, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి షేక్షా, సచివాలయ కన్వీనర్ మంజు, నాయకులు తలారి సత్తి, వన్నూర్‌స్వామి, సోమశేఖర్ రెడ్డి, కృష్ణరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రబాబు పర్యటన అట్టర్ ఫ్లాప్

- రాయదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మెట్టు

రాయదుర్గం: టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు కణేకల్లులో నిర్వహించిన ప్రజాగళం సభకు ఆశించిన స్థాయిలో జనం రాక అట్టర్ ఫ్లాప్ అయ్యిందని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని తన కార్యాలయం వద్ద యాదవ కార్పొరేషన్ చైర్మన్ హరీష్‌యాదవ్, రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, పార్టీ పరిశీలకులు పామిడి వీరాంజనేయులుతో కలిసి విలేకరులతో మాట్లాడారు. చంద్రబాబు సభ వీడియో చూశాక నాకు అర్థమైంది ఏంటంటే.. గత నెలలో కణేకల్లులో నిర్వహించిన బైకు ర్యాలీకి స్వచ్ఛందంగా ఐదు వేల మందికి పైగా తరలివచ్చారన్నారు. కణేకల్లు మొత్తం కార్యకర్తలు, పార్టీ శ్రేణులతో నిండిపోయిందన్నారు. అలాంటిది మూడు దఫాలు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు సభకు మూడు వేలలోపే జనం వచ్చారంటే ఆశ్చర్యమేస్తోందన్నారు. కళ్యాణదుర్గం, ఉరవకొండ, బళ్లారి ప్రాంతాల నుంచి వచ్చిన వారే ఎక్కువగా కనిపించారన్నారు. రాయదుర్గంలో సభ పెడితే జనం రారని తెలిసి, కణేకల్లుకు మారిస్తే అక్కడా భంగపాటే ఎదురైందన్నారు. టీడీపీనే కాదు.. చంద్రబాబును కూడా ప్రజలు విశ్వసించడం లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ అభ్యర్థులు ఘోరంగా ఓడిపోతారన్నారు.అనంతరం హరీష్‌యాదవ్, గౌని, పామిడి వీరా మాట్లాడారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

బెళుగుప్ప: మండలంలోని హనిమిరెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో గ్రామస్తులు, ఉపాధ్యాయులు పాఠశాల వార్షికోత్సవాన్ని శనివారం నిర్వహించారు. హెచ్‌ఎం హుస్సేన్ పీరా అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎంఈఓ మల్లారెడ్డి పాల్గొన్నారు. ఎన్‌ఎంఎస్‌ఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థి గణేష్‌కు రూ.5వేలు, గురుకుల పాఠశాలకు ఎంపికైన లిఖితశ్రీకి రూ.1,500 ప్రోత్సాహకాలను హెచ్‌ఎం, ఉపాధ్యాయులు గాయిత్రి ప్రకటించారు.

పట్టణ మహిళా అధ్యక్షురాలిగా రిబ్కా



నియామక పత్రం అందిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు

రాయదుర్గం: వైఎస్సార్‌సీపీ పట్టణ మహిళా అధ్యక్షురాలిగా వైజాక్ రిబ్కాను ఎంపిక చేసినట్టు ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి ప్రకటించారు. శనివారం తన చాంబర్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె పేరును అధికారికంగా తెలియజేశారు. ఈ సందర్భంగా మెట్టు మాట్లాడారు. పార్టీ అధిష్ఠానం మేరకే ఆమెను పట్టణ అధ్యక్షురాలిగా నియమించినట్లు తెలిపారు. అనంతరం నియామక పత్రం అందించారు. అనంతరం మహిళా అధ్యక్షురాలు మాట్లాడారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని కాపాడుకుంటానన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, పరిశీలకులు పామిడి వీరాంజనేయులు, నాయకుడు వైజాక్ రవి, తిమ్మారాజు పాల్గొన్నారు.

జగనన్న పాలనతో పారిశ్రామిక ప్రగతి

- రాయదుర్గం వైఎస్సార్‌సీపీ అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి



మెట్టు విశ్వనాథ రెడ్డితో ఐటీ వింగ్, రాయదుర్గం వైఎస్సార్ సీపీ సభ్యులు

బనశంకరి: ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పారిశ్రామికంగా ప్రగతి సాధిస్తోందని మెట్టు గోవిందరెడ్డి అన్నారు. శనివారం బెంగళూరులో మాగడి రోడ్డు సుంకదకట్టెలోని పీ అండ్‌టీ లేఔట్ శివనంది కన్వెన్షన్ హాల్‌లో బెంగళూరు వైఎస్సార్‌సీపీ ఐటీవింగ్ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గం ప్రజల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాయదుర్గం నియోజకవర్గం వైఎస్సార్ సీపీ అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సీఎం అయిన తరువాత రాష్ట్రంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. అనేక పరిశ్రమలు రాష్ట్రానికి క్యూ కట్టాయని తెలిపారు. ఎన్నికలకు వారం ముందుగా రాయదుర్గానికి వచ్చి మీ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టి వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో తనను, పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు.

భారీ మెజారిటీతో గెలిపిద్దాం

ఐటీ వింగ్ రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ పోసింరెడ్డి, రాష్ట్ర కో–ఆర్డినేటర్లు కుమార్ పులివెందుల, ప్రతాప్ ముకుందాపురం మాట్లాడారు. అనంతరం మెట్టు గోవిందరెడ్డి తనయుడు విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ... తన జీవితంలో ఓటు అడిగింది జగన్‌మోహన్‌రెడ్డి కోసమే అన్నారు. నవరత్నాలు పథకాలు ప్రవేశపెట్టి అన్నివర్గాల సంక్షేమానికి పాటుపడిన వ్యక్తి జగనన్న అన్నారు. కార్యక్రమంలో పార్టీ నేతలు మెట్టు కుషాల్‌రెడ్డి, ప్రతాప్ ముకుందాపురం, ఐటీ వింగ్ సభ్యులు అనంత్, రాజశేఖర్‌రెడ్డి, సాయిశరన్,పూలప్రవీణ్‌రెడ్డి, రాకేశ్‌రెడ్డి, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

నెమలి వాహనంపై ఊరేగిన శివపార్వతులు



నెమలి వాహనంపై ఊరేగుతున్న శివపార్వతులు

కూడేరు: స్థానిక శివపార్వతుల జోడులింగాల సంగమేశ్వరుడి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఆలయంలో విశేష అభిషేకాలు, పూజలు పెద్ద ఎత్తున జరిగాయి. రాత్రి 8 గంటలకు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నెమలి వాహన సేవ నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ రామదుర్గం కిష్టప్ప, కమిటీ సభ్యులు, ఆర్య వైశ్య కులస్తులు, గ్రామస్తులు, దేవదాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. కూడేరుకు చెందిన ఆర్యవైశ్యులు పంచలోహలతో తయారు చేయించిన నెమలి వాహనాన్ని ప్రసిద్ధిగాంచిన శివపార్వతుల జోడు లింగాల సంగమేశ్వరుడి ఆలయానికి బహూకరించారు.

నాటుసారా స్థావరంపై దాడులు

కంబదూరు: రాళ్లపల్లి గ్రామ శివారులో గుట్టుగా నిర్వహిస్తున్న నాటుసారా స్థావరంపై పోలీసులు దాడులు నిర్వహించారు. శనివారం ఎస్‌ఐ ఆంజనేయులు తన సిబ్బందితో నాటుసారా స్థావరంపై దాడి చేసి, 20 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. 4 వేల లీటర్ల నాటుసారా ఊటను ధ్వంసం చేశాడు.

సామగ్రి వితరణ

కుందుర్పి:కుందుర్పి ఉన్నత పాఠశాలకు రూ.50 వేలు విలువ చేసే ఫ్యాన్లు తదితర వస్తువులను కెనరా బ్యాంక్ చీఫ్ మేనేజర్ జ్యోతిరామ్, సిబ్బంది శనివారం వితరణ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కిష్టప్ప, పేరెంట్స్ కమిటీ చైర్మన్ లక్ష్మణమూర్తి, మేనేజర్లు మనోజ్ కుమార్, వేణుగోపాల్, బీసీ తిమ్మప్ప పాల్గొన్నారు.

పీసీ ప్యాపిలిలో టీడీపీకి ఎదురుదెబ్బ



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో వై.ప్రణయ్‌రెడ్డి



పార్టీ కండువా వేస్తున్న వైఎస్సార్‌సీపీ నేత ఉమా

వజ్రకరూరు: మండలంలోని పీసీ ప్యాపిలిలో తెలుగు దేశంపార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. శనివారం ఉరవకొండ వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పీసీ ప్యాపిలికి చెందిన టీడీపీ సానుభూతిపరులు పూలవిరుపన్న, పూల లింగమూర్తి, మంగోజి, పూల సురేష్ తదితరులతోపాటు మరో 40 మంది వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి యువజన నేత ప్రణయ్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి, ఆహ్వానించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జిల్లా కార్యదర్శి వశికెర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

కంబదూరు: మండలంలోని రాళ్లఅనంతపురానికి చెందిన టీడీపీ కార్యకర్తలు ఆ పార్టీని వీడి వైఎస్సార్ సీపీలో శనివారం చేరారు. వైఎస్సార్‌సీపీ నేత మాదినేని ఉమామహేశ్వరనాయుడు సమక్షంలో 3 కుటుంబాలు పార్టీ తీర్థం పుచ్చుకున్నాయి. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కుర్లపల్లి మంజునాథ్‌చౌదరి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

వడదెబ్బ ప్రాణాంతకం

బొమ్మనహాళ్: వడదెబ్బను నిర్లక్ష్యం చేస్తే ప్రాణాపాయ పరిస్థితులు తలెత్తవచ్చని బొమ్మనహాళ్ పీహెచ్‌సీ వైద్యాధికారిణి శ్రీలక్ష్మి హెచ్చరించారు. శనివారం మండలంలోని ఉద్దేహాళ్‌లో వడదెబ్బ, సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ నాగమణి, ఆరోగ్య కార్యకర్తలు గోవర్ధన, జైనాబీ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం పట్టివేత

కళ్యాణదుర్గం రూరల్: మండలంలోని పాలవాయి సమీపంలో అక్రమంగా కర్ణాటక మద్యం విక్రయిస్తున్న సత్యనారాయణ అనే వ్యక్తిని అరెస్ట్ చేసి, అతని నుంచి 27 ప్యాకెట్లు కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ సీఐ చంద్రశేఖర్ తెలిపారు.

ఓటు వజ్రాయుధం

కంబదూరు: ఓటు హక్కు ప్రతి పౌరుడికీ వజ్రాయుధం లాంటిదని ఎంపీడీఓ సుధాకర్ రాజు తెలిపారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగరాజు ఆధ్వర్యంలో ఓటర్ల చైతన్య కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమణారెడ్డి, రామ్మోహన్, రవీంద్రనాథ్, చిత్తప్ప,హేమావతి, నాగలక్ష్మి పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా

బెళుగుప్ప: మండలంలోని అంకంపల్లి సచివాలయ పరిధిలో 12 మంది వలంటీర్లు శనివారం రాజీనామా చేశారు. రాజీనామా చేసిన వారిలో వలంటీర్లు మహేంద్ర, పరివర్ధన్, ఈశ్వరయ్య, భావన, నరసింహులు , భారతి, శివన్న, గోవిందు, పావని, రామాంజనేయులు, సంగమ్మ, మౌనిక ఉన్నారు.

వజ్రకరూరు: మండల కేంద్రానికి చెందిన ఐదుగురు వలంటీర్లు శనివారం రాజీనామా చేశారు. వలంటీర్లు సతీష్, మహేంద్ర, ఫులిశేఖర్, నాగమంజుల, కుమార్ తదితరులు రాజీనామా లేఖలను ఎంపీడీఓ విజయలలితకు అందించారు.

శెట్టూరు: మండలంలో వలంటీర్లు శనివారం రాజీనామా చేశారు. యాటకల్లు – 7, కనుకూరు– 5, శెట్టూరు –4, అయ్యగార్లపల్లి– 1 చొప్పున 17 మంది గ్రామ వలంటీర్లు రాజీనామా చేశారు. రాజీనామా లేఖలను ఎంపీడీఓ నరసింహమూర్తికి అందించారు.

రేపు ఓటు వినియోగం (స్వీప్)పై అవగాహన

కూడేరు: మండల కేంద్రంలోని ప్రజలకు ఓటు హక్కు వినియోగం (స్వీప్)పై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ నోడల్ ఆఫీసర్ రామ్మోహన్, మండల నోడల్ ఆఫీసర్ ముస్తఫా కమల్ బాషా శనివారం తెలిపారు. కార్యక్రమానికి సచివాలయ, ఐకేపీ, ఐసీడీఎస్,రెవెన్యూ, వైద్య సిబ్బంది తప్పక హాజరు కావాలని వారు సూచించారు.